Regd No. N. 45 / M 3813

102591

వెల ఒక అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర ఆషాఢ బ॥౧౨ (౧౫-౧౦-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౨౩

స్మోలెన్స్కు జర్మనుల వశమైనదట

ఇపుడు కీవు ప్రాంతమునకు చేరినారు

జర్మనుల ప్రకటనలలోని విషయాలు

రష్యా సేనలు చాలా ఘోరముగా జర్మనులను అడ్డుచున్నవి

రష్యాలోని యుద్ధరంగమందిప్పుడు జర్మను సేనల ప్రయోగమునకు ఒక వారములోనికి పూర్వము ఉన్నంత వేగము గాలేదు. ఎందువల్లననగా రష్యావారి సేనలు అడుగడుగునను జర్మనులను మహాఘోరముగా అడ్డుచున్నవి. ఈ గొప్పదెబ్బ అచే జర్మనుసేనలకు కలిగిన నష్టమువల్ల ఇప్పుడు టర్కీలోనుండే జర్మనులుకూడ సైనికులుగా జర్మను సేనలతో చేరవలెనని కోరబడినట్లు [illegible] ఒక వార్త వచ్చినది. [illegible] ఇతరదేశములలో ఉండు జర్మనులను నిర్బంధముగా జర్మనుసేనలో చేరుటకై కోరుచున్నదే [illegible] రష్యావారి విమానములు జర్మను సేనల [illegible] భాగము అందు ఆ సేనలకు నష్టము [illegible] దళములమీదను జర్మనువిమానాశ్రయములమీదను, సేనలమీదను నౌకలమీదను బాంబులను వేయుచు అధిక నష్టము కలించుచున్నవి. జర్మను సైనికులు వేలకొలది గా హతులగుచున్నారు [illegible] యుద్ధ [illegible] అధికముగా రష్యావారికి చిక్కుచున్నవి, అని రష్యావారు చెప్పుచున్నారు.

కాని జర్మను సేనలు చాలమందగతితో నైనను ముందుకుపోవుచు కొన్ని చోట్లను పట్టుకొనుచునే యున్నవి. ఇపుడవి లెనిన్ గ్రాడు వైపు పోవుచున్నవి [illegible] తేదినాటికి [illegible] తేదినాటికి స్మోలెన్స్కు ను జర్మను సేనలు పట్టుకొన్నట్లును [illegible]

[illegible]

ము నా [illegible] తేదివ రష్యావారిలో లొంగిపోయినది. లెనిన్ గ్రాడుకు ఆగ్నేయదిశలోనుండు [illegible] మరియు [illegible] భాగములలో రష్యాసేనలు [illegible]

[illegible]

మాదిరెడ్డి స్మారకం

[illegible]

ఉంపండ్ల వృద్ధుని వివాహము

మ-రా-రా-శ్రీ-బచ్చురామన్న గుప్త (ప్రెసిడెంటు, సనాతనధర్మమహాసభ, సదాశివపేట) గారికి లేఖ

సికింద్రాబాదు (దక్కన్) ౧౬-౭-౧౯౪౧

అయ్యా!

ఈ ౧౬-౭-౪౧ తేదీ గోలకొండపత్రిక యొక్క ౩ వపేజీ ౩ వకాలమందు "వృద్ధవివాహము" అనుశీర్షిక క్రింద మీసదాశివపేటయందుండు పురోహితునకు ౭౦ వత్సరములగయున్న వారికి రెండవవివాహము జరుగగలదనియు దాని కొరకై యతను ౧౬ ౭౧౦ లు పరిసరగ్రామములలో పనులు చేయుచున్నాడనియు ప్రకటింపబడినది. [illegible] తెలుపబడెను. [illegible] మీరు తెలుసుకొని [illegible] టువంటి అసమవయోవివాహములు మనమహాసభానియమములకు విరుద్ధములగుటయేకాక మన సంఘమునకు దేశమునకును కళంకప్రాయముగాపున, ఆచంటవారిశాఖ్యను నిలిపివేయుటయేగాక వివాహమునుగూడా అపుచేయవలయును. ముందు మీరువెళ్లి యావృద్ధవరునితో ఏతద్వయో వివాహమువర్జమని సాత్విక వచనములతో చెప్పి వివాహమును నిలిపివేయవలయును. అట్లు గాదేని వాలంటీయరులబెట్టి ప్రచారముద్వారా నిలుపవలసీయుండును. ఇక అతనిజీవయాత్రనిష యమై రేపదు పాయమకోరినను మనమహాసభానియమములకవిరుద్ధముగా ఏర్పాటు చేయించవచ్చునని ప్రార్థించుచున్నాను,

ఇట్లు
వంగపల్లి నీలకంఠం
సనాతనధర్మ మహాసభ కార్యదర్శి
సికింద్రాబాదు (దక్కన్)

సానుభూతి

శీర్షిక క్రింద గతసంచికలో [illegible] దు ప్రకటించినవార్తలో "శ్రీ [illegible] బాలారాం గారు సమీపించి వయస్సున నే మరణించిరి" నందుకు విషాదము వెల్లడించబడినట్లు ప్రకటితమైనది. బాలారాంగారికుమారుడు లింగమయ్యగారు మరణించినందుకు విషాదము తెలపబడినట్లు పాఠకులుస వరించుకొందురుగాక!

గో. ప. సం.

ప్రైవేటు కళాశాల

హైదరాబాదు (దక్కన్): నవంబరు 14

హైదరాబాదులో మొదటిసారిగా ఒక ప్రైవేటు కళాశాలను స్థాపింపనున్నారు. ఈ నవంబరు నెలతుదిలోపల అది ప్రారంభముకాగలదు-దీనికి స్థాపకులును ఆర్యసమాజమువారును ప్రయత్నాలు చేయుచున్నారు. దీనిని ఉస్మానియా విద్యాపీఠముతో అంటపెట్టి నడిపింతురు,

అఖిలభారత తెలుగు మున్నూరువారి స్థాయిసంఘ సభ,

(స్వ-వి-)

హైదరాబాదు (దక్కన్),

౭-౧౨-౧౩౫౦ఫ-

శ్రీయుత మిట్టా లక్ష్మీనర్సయ్య హైకోర్టువకీలు గారిగృహమందు అఖిలభారత తెల్గు మున్నూరువారి స్థాయిసంఘసభసమావేశము జరుపబడి అందులోని ముఖ్యవిషయములపై చర్చజరిగెను- అఖిలభారత తెలుగు మున్నూరువారి మహాసభ హైద్రాబాదులో జరుగును- గావున ఈసారి ముగురుకార్యదర్శులను యెన్నుకొనుటకును అందులో హైద్రాబాదునుండి ఒకరిని యెన్నుకొని పంపుటకు బొంబాయివారి ఉత్తరముపైన హైద్రాబాదునుండి శ్రీ జగన్నాయకులును బొంబాయినుండి డాక్టర్ జనరల్- మరియు కోర్బను ఎన్నుకొని స్థాయిసంఘమునకు పంపబడెను-

బొజ్జంవరసింలుగారు తమసభ్యత్వమునకు రాజీనామాపెట్టుచు కార్యదర్శి గారికి వ్రాతమూలకముగా తెలియపర్చిరిగాని పెద్దినర్సయ్యగారున్ను మిట్టాలక్ష్మీనర్సయ్యగార్లు ఈవిషయము ముందుకు విచారించుటకు సూచించిరి-అంతటితో ఆనాటిసభముగించబడినది-త్వరలో అఖిల భారత తెలుగు మున్నూరువారిసభను తెరువబోవుచున్నారని తెలియుచున్నది-

హైద్రాబాద్ ఆంధ్రవిద్యార్థిసంఘము సన్మానసభ

హైద్రాబాదుప్రవేశపరీక్షలో (H.S.L.C) రాష్ట్రమంతటికిని అఖండవిజయమందిన శ్రీమతి వేలూరుపసంతిగారిని, శ్రీమతి విశాలాయి నాయుడుగారిని, శ్రీమతి ఇందూరాజాచార్యర్ గారిని అభినందించుటకు ౨౨ జూలై మంగళవారమునాడు సాయంత్రము ౫-౩౦కు రెడ్డివసతి గృహములో ఒకసభజరుగును.

సోదర సోదరీమణులందరు సకాలమునకు విచ్చేయ ప్రార్థితులు ఇట్లు,

సంజీవరావు కాచే. కార్యదర్శి.

గోలకొండసిగరెట్టుఫ్యాక్టరీ కేసు

హైదరాబాదు (దక్కన్), నవంబరు ౧౭

గోలకొండసిగరెటు ఫ్యాక్టరీ విషయములో వివాదంఏర్పడింది. ఆకేసువిచారణయిప్పుడు హైద్రాబాదు జుడిషల్ కమిటీలోనున్నది. పఠీమాభాతూన్ పక్షాన వాదించుటకు సర్ సయ్యద్ సుల్తాన్ అహ్మద్ గారు హైద్రాబాదుకు ౧౯ తారీకున వచ్చినారు. సర్ వి-యల్- మిత్తర్ గారు కూడా రానున్నారు. యూసుఫ్ బాబా అను వారిపక్షాన మహమ్మద్ హుసేన గారును, అరవముదయ్యంగారున్ను వాదింతురు, వీరితోపాటు మహమ్మద్ అలీఖాన్ గారుకూడా వచ్చినారు. ఒక వారందినాలు కేసువిచారణజరుగును-

కొన్ని రాష్ట్రాలలో అల్పసంఖ్యాకుల దురవస్థ

వైస్రాయిగారితో సావర్కరుగారి మొర

కొన్ని రాష్ట్రములలో ప్రభుత్వములు హిందువుల ధనప్రాణరక్షణచేయలేకపోయినవని అఖిల భారత హిందూమహాసభ [illegible] వి-డి-సావర్కరుగారు వైస్రాయిగారితో గట్టిగా మొరపెట్టుకొనినట్లు జూలై ౧౨ వ తేదీనాటి "హిందూ" పత్రికయొక్క బొంబాయి [illegible] తెలిపినాడు.

పోయిన జనవరిలో వైస్రాయిగారు సావర్కరుగారితో సింధు, బెంగాలు, [illegible] రాష్ట్రాలలో హిందూ అల్పసంఖ్యాకుల [illegible] రక్షించుటకై రాష్ట్రీయ ప్రభుత్వముల చర్యగైకొనగలవని అభయమిచ్చియుండిరి. అందువల్ల సావర్కరుగారిపుడు ఢక్కా, బొంబాయి, అహమ్మదాబాదులలో ఇటీవలజరిగిన అల్లరులలో ముసల్మానులుదండగీండ్లు దుండగములు చేయుటకు ప్రభుత్వములు ఎట్టిజాగ్రత్తగాని వహించియుండలేదని వైస్రాయిగారితో చెప్పుకొనిరి. ఇంతఅలక్ష్యంగా ప్రభుత్వములున్నచో పరిస్థితులు బాగుపడజాలవనిచెప్పిరి-

సూర్యాపేట

దెబ్బలాటఅభియోగము

(స్వ-వి)

౯-౭-౪౧ మంగళవారంనాడు, శ్రీ గాలి రామనర్సు అనుపుత్రవాడు సైకిలుమీద పోవుచుండగా అతనిసైకిలు ఒకపిల్లకుతగిలినదను నెపమున యిద్దరు మహమ్మదీయయువకులాతనిని చావమోదిరి. శ్రీరామనర్సయ్యకు కణతమీదను ఒడలంతటను దెబ్బలుతగిలినవి,

అటుతరువాత, దెబ్బలుతిన్న మనిషిని మిత్రులు హాస్పటలుకు కొంపోవుచున్న ప్రుడు వెనుకటిదుండగీం(డుమరల ఎదురురాగా ఉభయులును పోరాడుకొనిరను నేరముపై పోలీసువారు శ్రీరామనర్సయ్య, వీరభద్రం, గోవిందు, పిచ్చయ్య, బాలయ్య, నర్సింహంలను వార్డరిమీద బల్వా అభియోగముపెట్టి రిమాండుచేసియుండిరి. వారందరున్ను మరల జమానతుమీద నిన్న సాయంత్రము విడుదలచేయబడిరి.

కలరా

ఈమధ్య సూర్యాపేటలో కొద్దిగవర్షముకురియుటచే కలరాజోరుతగ్గెను. మళ్లీవర్షములు ఆగి ఆ ... పశువులకు పచ్చిక త్రాగుటకునీరుకరువాయెను. వార్డుపోసినారు. ప జలవిత్తనములేసిరి. కాని ప్రయోజనములేకపోయినది. ఏలన జొన్నలుజొన్నలు పెరిగిన సజ్జ పెసలు మరియుకరినార్లు వర్షాభావము చేఎండిపోవుచున్నవి. ఎండలుఎక్కువగుటచే కలరా తనుపూర్వస్థానమాక్రమించుచున్నది. చుట్టుప్రక్కల గడ్డిదొరుకక లారీలపైన దూరదూరప్రదేశములనుండి గడ్డితెప్పిస్తున్నారు.

ఈరెండువిధములకష్టములచే మా తాలూకాలో తప్పక క్షామము కేర్పడునని ప్రజలు ఆందోళనపడుచున్నారు.

మాకువరినాటమునసున్న ఒక గ్రామము "సత్యవదన్యా ముకుగూడెము"లో గ్రామపాము జెత్తిగొడ్డును మ్రింగినదట. పూర్వాచారమునుబట్టి ఈవార్త నలజ ప్రజలలో క్షామమునునది వాదిస్పాదయములో దృఢనమ్మకముగ మారినది.

నల్లగొండ

క్షామము

(ఒ-వి) ౧౦-౧౦-౧౩౫౦ఫ

నల్లగొండజిల్లాలోని చలిమెల,గుజ్జ, నారాయణపురము,చిమర్యాల తంగడిపల్లి, గుడ్డిమల్కాపురము, కొత్తగూడెము,రాచకొండ గ్రామములలో క్షామముఏర్పడి త్రాగుటకునీళ్లులేక, పశువులు, పైర్లు మలమలమాడిపోతు అవస్థపడుచున్నవి.

భాగాతులాలూకాలో చేరినగ్రామాలు చిలుకేరు ఐదగామ,మల్కాపురము, బాటసింగారము, అనాజీపురము మున్నగుగ్రామములలో వర్షములేక మనుష్యులకు,పశువులకు, త్రాగుటకునీళ్లులేక చాలనష్టము సంభవించుచున్నది.

పర్వఖానుతాలూకా షర్కలో చేరినగ్రామాలు: దొలుమకన్న,పుట్టపాక, తిరటుపల్లి, గట్టుతిప్పల, నాగారము,కోతులగూడ, కొండాపురము, అబునుల్లాపురము, కవాడుపల్లి, తారామతిపేటు, పిలాయిపల్లి పోచముపల్లి, గారపల్లి, తిమ్మాయిగూడ మున్నగుగ్రామాదులలో వర్షములేక పశువులు మనుష్యులుతినుటకుతిండి, గడ్డిలేక చాలబాధలు అనుభవిస్తూవున్నారు. మనుష్యులకు అప్పులుదొరుకుటలేదు. పశువులకు గడ్డి దొరుకుటలేదు. మా నెందర ఆంధ్రమహాసభ లాయకులైనవారు ఒకసారిమాప్రాంతమునకువచ్చి చెవులారవినగలరు.

ఒకఆత్మహత్య

(ఒ-వి)

గార్ల, వృష ఆషాఢ శు ౧౦

గార్లజాగీరుకుసంబంధించిన పోచారంఅనే గ్రామంలో మాదిరేనివీరయ్యఅనే తెలగగ్రామమునకు 3 మైళ్ళదూరంలోఉన్న ఎల్లగుంటచెరువులోదట్టు ఒకచెట్టుకుఉరిబెట్టుకొని చచ్చియున్నాడు-పోలీసులు కడుపునొప్పివలన వాడట్టు చేసినట్లు పంచనామాచేసుకున్నారు.

మూఢభక్తి

మనరాష్ట్రమందు రా ఆంధ్రమహాసభలు జరిగినందులకు కొన్ని వేలరూప్యములు వ్యయమయిన వోరుమోసభలలోపాల్గొనేవారు చాలావరకు విద్యావంతులే-మద్యపాన నిరోధముకొరకు ప్రతిఆంధ్రమహాసభలో చాలా ప్రయత్నముచేయుచున్నారు కాని ౧౦౦కి౯౫ మంది త్రాగుటకుమరుపజాలకున్నారు- ప్రస్తుతం ఆదివిజాతిలో చేరిన లంబాడివారలలో, త్రాగుడు, మాంసభక్షణ పూర్తిగా విసర్జించినారు- వారలగురువు ఎన్ని వందలమైళ్ళదూరమునుండి ప్రకటనచేసినారో తెలియదు-మరియు రేపత్రికలలోకూడ ప్రకటించలేదు కాని లంబాడీలందరున్నూ తటాలున మద్యాదులను వదలుకొనుచున్నారు-

ఇట్లు

ఒకఆంధ్రాభిమాని

సెలవులేదు

హైద్రాబాదుశాసనసభవారు మోటారులపై పన్నువిధించేశాసనాన్ని చేసి యుండిరి-అదిఅన్యాయమని తమఅసమ్మతిని తెలుపుటకై ఒకగొప్పసభ కావించుటకై మోటారుసంఘమువారు ఏర్పాటు చేసిరి-అందుపన్యాసము లిచ్చువారిలో కొందరు చాలాగొప్పవారు-అనగాపద్మజా, రా-బ-వెంకటరామారెడ్డి రాజాప్రతాపగీర్జీ దివాన్బహద్దరు అరవమూడ య్యంగారు నవాబు 'అక్బర్ యార్జంగు బహద్దరుగారు యం. నరసింగరావుగారు మొదలైనవారు- పోలీసుశాఖవారీసభకు సెలవియ్యలేదు-అయితే ప్రభుత్వప్రకటనశాఖవారిట్లు ప్రకటించినారు- "పెట్రోలువగైరాలఖరీదులు ఎక్కిపోయినవి-అందుచేత ఈశాసనముయొక్క అమలు ఆపివేయబడినది-

భద్రాచలరాముని సొత్తులు

శ్రీభద్రాచల రామచంద్రస్వాములవారి ఆభరణాలను రెండులక్షల బంగారుకలవాటిని వరంగల్లో వేలముచేసి - వినుండివచ్చు మొత్తముతో యుద్ధసహాయపత్రాలు దీసుకొందురట-

హైదరాబాదు నగర ఆంధ్రజన సంఘము

(స్వ-వి)

హైదరాబాదు(దక్కను)౧ వహాశేవరు ౧౨ ౫వహాశేవరు౧౦౫ శుక్రవారము సాయంత్రము ౬-గంటలకు హైదరాబాదు నగర ఆంధ్రజన సంఘమహాజనసభ శ్రీయుత శ్రీనివాస రెడ్డిగారి ఇంటిలో సమావేశమైనది. సంఘాధ్యక్షులైన శ్రీ మిట్టా లక్ష్మీనర్సయ్యగారు సభాధ్యక్షత వహించిరి. కార్యదర్శులైన శ్రీనివాసరెడ్డిగారు నివేదికను చదివివినిపించిరి.

ఈనివేదిక కాలము 20 మెహ ర1346 ఫసలీ మొదలుకొని అమర్దాదు1350వరకు అంతమైనది.

ఈనివేదిక కాలమున (9)కార్యకారిణీ సభలు సమావేశమైనవి- (3)సభలుమాత్రము కోరముకానందున ఆపివేయబడినవి-

1 ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుసంఘవారి వార్షికోత్సవసందర్భమున జరిగినపోటీపరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి 12 రూపాయాల బహుమానములు ఈసంఘపక్షమున ఒసగబడెను-

2 శ్రీయుత శ్రీపతిత్ర్యంబకరావు అష్టావధానిగారు సంఘపక్షమున సన్మానింపబడి,బహూకరింపబడిరి-

3 శ్రీయుత తల్లావఝుల శివశంకరశాస్త్రిగారిని ఈసంఘము, మరియు ఈసంఘ సభ్యులును సన్మానించి (116) రూపాయాల బహుమానమొసంగిరి.

4 పోతనవర్ధంతిసందర్భమున జరిగిన పోటీపరీక్షలందు ఉత్తీర్ణులైనవారికి 10రూపాయాలబహుమానము ఈసంఘముపక్షమున ఒసగబడెను-

5 ఆంధ్రయువజనసమితి వార్షికోత్సవసందర్భమున పోటీపరీక్షలందు నెగ్గినవారికి ఈసంఘపక్షమున 12రూపాయాలుబహుమానముగా ఒసంగబడెను

6నారిబావుతి. మరియుకోలసరస్వతినిలయ రాత్రిపాఠశాలలకు ఆర్థికసహాయ మొసగబడెను-

క్రొత్త ఎన్నికలు

"ఈక్రిందివిధముగా క్రొత్తఎన్నికలు౫౧ గెను- అధ్యక్షుడు: శ్రీయుత పి-శ్రీనివాసరెడ్డిగారు, ఉపాధ్యక్షుడు: శ్రీ సాల్వేరురామయ గారు, కార్యదర్శి: శ్రీ వెల్దుర్తి మాణిక్యరావు, సం-కార్యదర్శి శ్రీవిశ్వనాథముగారు, కోశాధిపతి శ్రీ వు- శేఖరం వుగారు

సభ్యులు: శ్రీయుతులు సం. కృష్ణమాచారి, లక్ష్మణరావువకీలు, కా॥ మేడ్ సయ్యద్అలంఅల్లా, డివీరయ్యగుజ్జ,వి.ఆర్-వెంకటస్వామి,మిట్టాలక్ష్మీనర్సయ్య, తేలుకుంటవెంకటేశ్వరరావు, ఎక్కలదేవిరాజారాం, కేసరిసత్తయ్య, మరియు మల్లయ్యగారలు-

సిరిసిల్ల

కాలమానము

(స్వ-వి-) ౫-౧౭-౫౦ ఫ

చెరువుకు టలలో ఒకబొట్టునీరులేదు పశువు లకు త్రాగుటకునీళ్లుదొరుకుటలేదు పెద్దవర్ష ములుకురియునందున కంచెలలో గడ్డిమొలువలేదు. చేతిచేతపూర్తి అయిపోయినది. నాగటెడ్లను పచ్చిక లేక్కుత్రవ్వితెచ్చి మేపబడుచున్నవి. అదిగోదలకు మేతదొలభించుటలేదు.

ఆరుద్రకార్తిపోయిన "అగరువు" అనిపెద్దల వాక్యము. ఆరుద్రకార్తితో పునర్వసుసగముపోయిన రైతులగతిఏమి! వారమురోజుల క్రిందట తహశీలుదారుగారు సిరిసిల్లకువచ్చి పటేలు పట్వారీ అవడిగియథార్థసంగతి తెలుసుకొనిపోయిరి.

ఇదివరకు పునాసలలుకుళ్లు పొంతముకానలసి యుండెను. కాలముకెనుకబడినందున పునాసపైర్లన్నీ వెనుకబడినవి. కాలములేనందున నువ్వుకొరకు దుక్కులుగూడ దున్నబడలేదు.

గడ్డిధర విపరీతముగ పెరిగిపోయినది. అంతట పూర్తిగ అయిపోయినందున అదిగూడలభించుటలేదు. అరణ్యప్రదేశములవారు చేకుఆకు ఇతరఆకులు తెచ్చిమేపుకొని పశువులకాపాడుకొనుచున్నారు. అరణ్యములేనిచోట ఈత, తాటియాకులే గతి.

సిరిసిల్లా తాలుకాలో అచ్చటచ్చట పశువ్యాధులుసంభవించినవి. పశువుల డాక్టరుమరణించినాడు.

రైతుల ఇబ్బందులు

మొకద్దం పటేలులు కిస్తుతీసుకొని రశీదుఇవ్వరు. ఒకపట్టాలో పదిమందియున్న. పట్వారిత అంచుకున్న కిస్తుదారుని తొలగించవచ్చు. ఎందుకనగా కొస్తుఒక్కనిపేర వ్రాయును. ఎంతవరకైతే "దాఖిలాఖారిజు" శాసనము అమలులోనికిరాదో అంతవరకు రైతులకష్టములుతొలగవు ఈశాసనముమంజూరిఅయి అమలులోనికిరానందున బీదరైతులుచింతిల్లుచున్నారు. దయామయులగు ప్రభుత్వమువారు అతిశీఘ్రముగ శ్రద్ధవహించి ఈసంవత్సరమే అమలులోనికితేగలరని ప్రార్థన.

బీబినగర్

(స్వ-వి-) సహారేవరు, ౧౧

ఇక్కడ మృగశిర ఆరుద్రకార్తులలో కొంచెము వర్షముకురిసినందున పునాసవిత్తనములు విత్తిరి. విత్తనవిత్తనములుకొన్ని మొలకలువెళ్ళినవి కొన్ని భూమిలో చెపొట్లిపోయినవి. అప్పటినుండి ఇప్పటివరకు మరలవర్షములులేనందున పశువులకు మేత రెండు మాసములకుక్రితమే అయిపోయినది. దీనికితోడు నీరుకూడలభించుట కష్టసాధ్యముగనున్నది.

విద్యాశాఖాధికారిరాక

సహారేవరు ౩వ తేదిపగలు విద్యాశాఖ సదర్ మొహతమీం ఆత్రాఫుబల్దా గారువచ్చి ఇక్కడి పాఠశాలను చూచి ఉపాధ్యాయుడగు శ్రీ వెంకటరామయ్యగారిని వెంబడించుకొని ఇక్కడప్రజలచేత నడుపబడుచున్న బాలికాపాఠశాలను చూచిరి తదుపరి ఇక్కడి పాఠశాల చాలాఇరుకుగాయున్నందున కొత్తదికట్టుటకు మూడువేల రూపాయిల మంజూరికూడలయినదట.

రైలుబండ్లు ఆగిపోవుట

౧౫ తేదిఉదయము భువనగిరినుండి ఒకసామానుబండివచ్చుచుండెను ఇక్కడికి మైలున్నరదూరమునయున్న ఏటివంతెనమీద డబ్బాచక్రములు పట్టాలనుండితొలగి క్రిందపడెను క్రిందపడుస్థలమునుండి దాదాపు ౪ ఫర్లాంగులదూరమునను చక్రములు పట్టాలనుండితొలగి వారధివరకు వచ్చినందున దారిఅంతయు చెడిపోయెను. పగలు ఒంటిఘంటకు సికింద్రాబాదునుండి ఒక మిషనువచ్చిడబ్బాను తీసివేసినతరువాత ఉదయము పది ఘంటలకువెళ్ళే బెజవాడ ప్యాసింజరు సాయంత్రము అయిదు ఘంటలకువెళ్లెను బెజవాడనుండి వచ్చేప్యాసింజరు ఆరు ఘంటలకుపైగా వచ్చెను.

దీనిభావమేమి?

లక్ష్మీపురము, సహారేవరు ౬.

నేనుఉదయమును లేచి, పుట్టుమోటలు పెట్టినరిపొలముదున్ని నారుపోసినపొలములో నాటుకొరకుపనిచేయుచుండగా తాహసుకుంకరిని వెంబడించుకొని ఒకపోలీసు కాన్‌స్టబుల్, నవాసిందాలుకలవీవచ్చిరి నన్ను జయటికిరమ్మనిరి నాకు పనియున్నదంటిని ఒకమాటమాట్లాడిపొమ్మనిరి. నాదగ్గరకుపిలుపించుకొంటిని. నవాసిందా ఇట్లనెను "జిల్లాపోలీసు మొహతేమీంనుంచి ఆజ్ఞవచ్చినది. మీయొక్క బంధువులపేర్లు స్నేహితులపేర్లు తెలుపుము" అనెను. ఆజ్ఞను చూపించుమంటిని- అదిరహస్యముగనున్నదనెను నమోనమాత్రంచూపించెను నాబంధువులపేర్లు, నేనుకలయువార్లపేర్లు వారివయసు విద్యమొదలగునవి తెలుపగలవీయుండెను కొలదిమంది బంధువులపేర్లుతెలిపితిని, ముగ్గురుస్నేహితులపేర్లుతెలిపితిని. నవాసిందా చిన్నకాగితముతెచ్చికొని నిండినచాలుననివెళ్లిపోయెను. పేర్లువ్రాసినతర్వాత "మీకుకాంగ్రెసుతో సంబంధమున్నదాయనియడిగెను" కాంగ్రెసు నిషేధించబడినదిగదాయంటిని. ఏసంస్థతోసంబంధమున్నదనియడిగెను కరీంనగరంజిల్లా ఆంధ్రజనసంఘకార్యకారిణీ సభ్యుడననిన, వ్రాసుకొనెను. ఇట్లువ్రాసుకొనుటకుకారణమేమంటే జిల్లాఆజ్ఞనుపూర్తిచేయుటేనాధికాని నాకేమితెలియదని, వాళ్ళనన్నుకష్టపెట్టినందులకు క్షమార్పణవేడుచు, కృతజ్ఞత సలాములుచేయుచు వెడలిపోయిరి

ఇట్లు,

యస్. భూపతిరెడ్డిరైతు.

జనగాము

విశ్వబ్రాహ్మణ సేవాసంఘస్థాపన

వృషసం॥ ఆషాఢశు ౧౧ శనివారము ఉదయము ౯గంటలకు సంబోజుసర్వయ్యాచారిగారి గృహంబున విశ్వబ్రాహ్మణ సేవాసంఘమును పేరుతో మను, మయ,త్వష్ట,శిల్పి, విశ్వజ్ఞులముజేరి ప్రచారార్థమై మాగ్రామమునకువచ్చియున్న బ్ర॥నిజాముబాద శేషాచారిగారిచే స్థాపింపజేసినాము ఈసంఘముయొక్క ముఖ్యోద్దేశము విశ్వబ్రాహ్మణులయందైకమత్యము, విద్య, సదాచారము, అదిగాగల విషయములైయున్నవి.

ఈసంఘముయొక్క అధ్యక్షుడు బ్ర॥ రాగిబ్రహ్మయాచారి, కార్యదర్శి వలుబోజుపాపయ్యాచారి,

గోలకొండపత్రిక

వృషనామసం౹౹ర ఆషాఢ బ౹౹ ౧౨

సోమవారము

హిందూస్థాన పాలకవర్గము

హిందూస్థానమునంతయు బ్రిటిషు వారు (ఇంగ్లీషువారు) పరిపాలించుచున్నారు. నేరుగా పాలించు భాగాన్ని బ్రిటిషుహిందూస్థానమంటారు. దేశీప్రభువులుపాలించే భాగాన్ని సంస్థానాలు అంటారు. సంస్థానాలన్నీ కూడా ఇంగ్లీషువారికి లోబడినట్టివే.

హిందూస్థానానికి మూలశాసనములను ప్రసాదించునట్టివి లండనులో ఉండే ఇంగ్లీషుపార్లమెంటుసభలు. అచ్చటిపార్లమెంటులో ఇండియా (అనగా హిందూస్థానము) కొరకుగాను ఒకమంత్రి ఉండును. అతన్ని ఇండియాసెక్రటరీ అందురు. ఆసెక్రటరీకి బద్ధుడైనట్టి వైస్రాయి మన హిందూస్థానములో ఉండును. వైస్రాయిఅనగా రాజప్రతినిధి. అతనికి నెలకు ౨౦ వేలరూపాయాల జీతము. ఇంతగొప్పజీతము ప్రపంచములో ఏ దేశంలోకూడ ఏగొప్పఅధికారికూడా తీసుకోవడంలేదు. తుదకు వైస్రాయిపైన అధికారంచెలాయించే ఇండియామంత్రికాని ఇంగ్లాండు ప్రధానమంత్రికాని యింతగొప్పజీతంతీసుకోరు. ఈ వైస్రాయిగారు ఢిల్లీలోఉందురు. ఎండకాలంలో హిమవత్పర్వతములోఉండే సిమ్లాఅనే స్థలంలో ఉంటారు. ౫ఏండ్లకొక క్రొత్త వైస్రాయి మనదేశానికి వస్తూవుంటారు. వైస్రాయికి సలహాచెప్పేదానికి హైదరాబాదులో బాబేహుకూమతువలె మంత్రివర్గమున్నది. దానిని ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ అనియందురు. అందు ఏడ్గురుమంత్రులుందురు.

౧. రక్షకశాఖామంత్రి ౨. విద్యా ఆరోగ్యం భూములు వీటికి సంబంధించిన మంత్రి ౩. రహదారీలు అనగా రైళ్లు రోడ్లు ౪. న్యాయశాఖ సప్లైశాఖకు సంబంధించినమంత్రి ౫. హోంమెంబరు ౬. వ్యాపారం కార్మికవర్గం (labour) వీటికిసంబంధించినమంత్రి ౭. ఆర్థికమంత్రి

ఇప్పటి వైస్రాయిగారిపేరు హిజ్ ఎక్సలెన్సీ—మార్క్విస్ ఆఫ్ లిన్ లిత్ గోగారు.

వీరియేడుమందిమంత్రులలో ఒకరు రక్షకశాఖవారు అనినాముకదా? వారు భారతసైన్యాధిపతిగారు (commander-inchief) ఇప్పటివారిపేరు సర్ ఆర్చిబాల్డ్ వావెల్.

ఈఏడుమంది మంత్రివర్గములో ముగ్గురు హిందూస్థానీ వారున్నారు. ఒకరు మునల్మానులు. ఇద్దరు హిందువులు. సర్. మహమ్మద్ జఫరుల్లాఖాన్ గారు న్యాయశాఖా మంత్రి గా ఉన్నారు. దీ బ. సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు వ్యాపారశాఖామంత్రిగారు. సర్. గిరిజాశంకరబాజ్పై గారు విద్యామంత్రిగారు.

బ్రిటిషు హిందూస్థానమును మొత్తము ౧౧ మండలాలనుగా విభజించినారు. అవేవనగా

౧. అస్సాం, ౨. బెంగాలు, ౩. బీహార్, ౪. బొంబాయిరాష్ట్రం, ౫. మధ్యపరగణాలు, బిరారు, ౬. మదరాసురాష్ట్రం, ౭. పశ్చిమోత్తరసరిహద్దు సూబా, ౮. ఒరిస్సా, ౯. పంజాబు, ౧౦. సింధురాష్ట్రము, ౧౧. సంయుక్తపరగణాలు (అయోధ్య ఆగ్రా) ఇవికాక కొన్నిచిల్లరప్రదేశాలను వేరుగాచేసి వాటిపై ఛీఫ్ కమిషనర్లను ఏర్పాటుచేసినారు. అవేవనగా బెలుచిస్థాన్, ఢిల్లీ, అజ్మీరుమార్వారా, కూర్గు, అండమన్, నికోబారుదీవులు, పంత్ పిప్లోడా,

ప్రతిమండలాన్ని ఒకగవర్నరుపరిపాలించుతాడు. అతనికి నెలకు ౧౦ వేల రూపాయిలజీతము. కొన్నిమండలాలు చిన్నవిగా ఉండడంచేత వాటిగవర్నరులకు నెలకు ౭౫౦౦ రూపాయిల జీతము ఇత్తురు.

వైస్రాయిగారి క్యాబినెటులో (మంత్రివర్గములో) నియుక్తులైనవారికి ప్రతివారికిన్నీ సంవత్సరానికి ౮౦౦౦౦ రూపాయాల జీతమునిత్తురు. అనగా నెలకు ౬౬౬౬-౧౦-౮ రూ. ఇత్తురు.

ప్రపంచములో ఇతరదేశాలలో ప్రధానమంత్రులకు "అనగా మన వైస్రాయివంటివారికెట్టి జీతమిచ్చుచున్నారో తారతమ్యమునకై తెలుసుకొనుట అవసరము. హిందూస్థానములో అందరికంటే ఎక్కువజీతంపొందేవారు వైస్రాయిబహద్దరుగారు. వారికినెలకు ౨౧౩౩౩ రూపాయాలజీతం ఇత్తురు. జపానులో అందరికంటెఎక్కువజీతం పొందేవాడు ప్రధానమంత్రి. ప్రతిదేశంలో రాజతరువాత ప్రధానోద్యోగి ప్రధానమంత్రియే. జపానుప్రధానమంత్రికి నెలజీతము ౬౨౨ రూపాయిలుమాత్రమే. ఇతర మంత్రులకు సుమారు ౪౦౦ రూపాయాలనెలజీతము. అనగా మనదువ్వం తాలూక్దారుగారి జీతమంత. పోలెండుదేశములోని ప్రధానమంత్రికి నెలకు ౧౫౬౦ రూపాయాల జీతంమాత్రమే. అమెరికాదేశము ప్రపంచదేశాలన్నింటిలో ధనవంతమైన దేశం. అమెరికా అధ్యక్షునికి నెలకు ౧౭౦౬౨ రూపాయాలజీతమిత్తురు. అనగా మన వైస్రాయిగారిజీతముకంటే తక్కువనే. ఇంగ్లాండుదేశ ప్రధానమంత్రిగారికి నెలకు ౧౧౧౧౧ రూపాయాల జీతమిత్తురు. మద్రాసుగవర్నరుకు ౧౦౦౦౦ రూపాయాలజీతం. ఇంచుమించు జీతములో ఇద్దరున్నూ సమానులే. కనడాదేశప్రధానమంత్రికి నెలకు ౩౩౭౫ రూపాయాల జీతమేయిత్తురు. దక్షిణాఫ్రికా ప్రధానమంత్రికి ౩౮౮౮ రూపాయాల జీతము మాత్రమేయిత్తురు. తుర్కీ ప్రధానమంత్రికి నెలకు ౩౧౮ రూపాయాల జీతము మాత్రమే. రష్యానియంత స్టాలినుకు నెలకు ౨౦౦ రూ. మాత్రమే. పైదేశాలన్నియు ధనవంతమైనదేశాలు. ఒక్కొక్కదేశములోని సంపద మనదేశముకంటే పదిరెట్లు ఇరువైరెట్లుహెచ్చుగా ఉన్నది. కానిమనదేశములో జీతాలుమాత్రముఇతరదేశాలజీతము కంటే ౨౦ రెట్లకన్న హెచ్చుగాకనబడుచున్నవి.

ఈమధ్య వైస్రాయిగారి మంత్రివర్గంలో ఏడుమందికిబదులుగా ౧౧ మందినో అంతకెక్కువగానోచేసి మరికొందరిని హిందూస్థానీలను అందు నియమింతురను వార్తలువచ్చుచున్నవి. వారము పదిదినాలలో స్పష్టమై పోవును. కనుక ఈసందర్భములో హిందూస్థాన మంత్రాంగము అందలియుద్యోగుల జీతములు ఏవిధంగా ఉబీదదేశానికి నష్టకరములై యున్నవో పాఠకులు తెలుసుకొనుటకై ఈ వివరణ యియ్యవలసి వచ్చినది.

అస్పృశ్యతను గూర్చినచర్చ

శ్రీలోకూర్తి రాఘవేంద్రాచార్యులకు కొన్నిప్రశ్నలు

౧. పృథివి,అప్పుతేజస్సు వాయువులాకాశము అను పంచభూతములలో ఏఒకదానికైనా అంటిన ముట్టిన అపవిత్రమగునను భేదముంచక ఒకజలమునకు మాత్రంఒకయుముట్టిన ఒకరికి పనికిరాదని వైజాతివారు క్రిందిజాతివారు ముట్టినదానిని త్రాగకూడదను తమనిరూపణ ఎట్లు?

౨. స్త్రీలకు వేదవిద్యాధికారమున్నదా లేదా? ఉండినగాయత్రీధారణ గాయత్రీపఠనఏల చేయించరో?

౩, ఊర్ధ్వపుండ్రాలు అడ్డుగంధాలు వల్లెటి ఎర్రటి రంగురంగులబొట్టులిన్నీ వైదికమా శాస్త్రీయమా? అట్లయిన ఎవరికి ఏలాటిబొట్లకు ఏలాటి ముక్తిపదము.

౪ సనాతనులన శైవులా వైష్ణవులా, శాక్తేయులా, గాణాపత్యులా? వీరలందరిమతము ఒకటా, అనేకములా? ఒకటేమతమయిన ఒక వైష్ణవులలోనే అనేకభేదాభిప్రాయములు, ఒకశైవులలోనే అనేకశాఖలు ఇట్లుఅనేకములలో అనేకములు ఎట్లు? అనేకములని సిద్ధపరచిన అనేకులంతా ఒకేసనాతనులమనిఎట్లుచెప్పకొందురు?వీరంతాహిందువులలో చేరినవారా? కారా? చేరినవారైన హిందువుల మనకుండ సనాతనులమని ఏలచెప్పుకొందురు.

౫ తమలోవర్ణములెన్ని, మతములెన్ని, కులములెన్ని,జాతులెన్ని,ఇవన్నీ వైదికములా, శాస్త్రీయములా? ఇవన్నీ ఏధర్మగ్రంథములనుండినిరూపింతురు?

౬ పరమేశ్వరునికి మనమంతా (జీవకోటియంతా) సమానమా లేక ఎక్కువతక్కువయనియా? సమర్థులైన రెండవ వారియట్టి గుణములుమనముగ్రహించివారివలె నేమనముకూడ అందరినిసమదృష్టితో చూడవలయునా లేక ఒకరుహీనజాతివారని అసహ్యపడుట ఒకరువైజాతివారని పెంపుచేయుట ఈలాటి హెచ్చుతక్కువలేమనలోయుండుట?

౭ కులములువేరువేరు ఏకాలమునుండి పరిపాటిపడినవి? ఆదినుండియా? ఆదినుండైన పాండవులు అడవులకువెళ్లినప్పుడు విదురునింటఇతర అనేకులయిండ్లలో భుజింపలేదా? యాదవకులజుడగు బలరామునిచెల్లెలైన సుభద్రను అర్జునునికి మరియుమార్తెయగు శశిరేఖను అభిమన్యునికిచ్చిఎట్లువివాహముగడిపిరి? వీరియుద్ధములో ఏజాతివారు అజాతివంటలు వేరువేరుచేసిరా? రామరావణులయుద్ధకాలములో వంటలు భోజనములు నలనీలజాంబవంతాదిమర్కట సుగ్రీవ అంగదాదియోధులంత వేరువేరు వంటలుచేసి వేరువేరుభుజించిరా? ప్రమాణయుక్తముగా సిద్ధపరచుడి?

౮ అస్పృశ్యులని ఎవరిని అనవలయును చండాలులనుముట్టరాదనిన విశ్వేశ్వరుడు ఎంచరితో భక్తులనుజ్ఞానబోధయొనరియుద్ధరించలేదా, భక్తులపేరిమను పాత్రుడుకాలేదా? భక్తవిజయములో చూడుడి. బసవేశ్వరుడు అనేకులముట్టరాదనువారినిపైకెత్తియుద్ధరించిరనిబసవగాథలోచూడక పోయిరా శంకరకేపలు ఇట్లేచేయగలయున్న యీ మహాత్ములచరిత్రలుచూచినస్పష్టముకాకపోవునా

౯ మూర్తిపూజఖండన కబీరు, కమాల్, తులసీదాసు, వేమన శరభాంక ఇత్యాదివేదాంత తత్త్వవేత్తలంతాచేయకపోయిరా, ఒకదయానందులవారేచేసిరా?

౧౦ ఒకవైష్ణవుడు శివలింగపూజ (అర్చన) చేసితీర్థప్రసాదముల గ్రహించగలడా? ఇట్లే ఒకశైవుడును, లేదనిన ప్రమాణమెట్టిదో నిరూపించుడు

ఇట్లు

ఆర్యసమాజము సదస్యులు,

సదాశివపేట.

వైస్రాయి గారి మంత్రి వర్గము

క్రొత్త మంత్రులనుచేర్చు ఆలోచనలు

వైస్రాయిమంత్రివర్గంలో మంత్రులసంఖ్యను హెచ్చించి క్రొత్తగాకొందరిని వినియోగించుటకు నిశ్చయము జరిగినను, కడపటినిమిషంలో ఏదోకొంతచిక్కువచ్చుట వలన అనిశ్చయము ఇపుడుప్రకటించలేదు. ఏమిచిక్కువచ్చినదోనిర్ధారణగాచెప్పనీలేదు గాని సర్ హెచ్, పి.మోడి సర్ సుల్తాన్ అహమ్మదు రాఘవేంద్రరావుగారలు తప్పకుండా ఆమంత్రివర్గములో మంత్రులుగా నియోగించబడగలరని తెలియుచున్నది. వీరుగాక సర్ అక్బర్ హైదరీ, యం, యస్, అనీగారలపేర్లుకూడ చేర్చబడవచ్చునని కొందరనుచున్నారు. కాని సర్ అక్బర్ హైదరీగారు వారిపేరు అభరుకు ఉలిస్టులోనుండి వదలుకొనబడవచ్చునని య. ఘ. వ నిజాంప్రభుత్వముతో సన్నిహితసంబంధముండే అధికారులమాటలలో కనబడుచున్నది.

రాబోవు ఆగస్టుమాసారంభములోనే సర్ హెచ్, పి. మోడీగారు వైస్రాయిగారిమంత్రివర్గమందు సప్లయిశాఖ మంత్రికావచ్చును. అప్పుడు సర్ మహమ్మదు జఫరుల్లాగారు వ్యాయశాఖమంత్రిగా మండగలరు. అప్పుడు సర్ సుల్తాన్ అహమ్మదుగారు హైదరాబాదులో ఏదోఒక అభియోగవిషయంలో తాముచేయుచుండిన వాదమును పూర్తిచేసివచ్చెదరు, అపిమ్మట సర్ సుల్తాను అహమ్మదుగారు వ్యాయశాఖ మంత్రిఅయ్యెదరు.

పంజాబుప్రధానియు, గవర్నరున్ను పంజాబీయు ముసల్మానునొకనిని ఈమంత్రివర్గములో చేర్చుకొనవలెనని వైస్రాయిగారిని గట్టిగాకోరుచున్నారట వారు బహుశా ఇప్పుడులండనులో హైకమిషనరుగానుండేసర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారు కావచ్చునేమో సర్ సికిందర్ హయాత్ ఖాన్ గారు మాత్రము తాను వైస్రాయిగారి మంత్రివర్గములోకి పోవుటలేదని పంజాబులో తనపార్టీవారితో చెప్పినారు.

బ్రిటిషుముఖ్యులుకొందరు కాంగ్రెసువారిని ముస్లింలీగువారిని ఈక్రొత్త వైస్రాయి మంత్రివర్గములోనికి ఆకర్షించకుండా మంత్రివర్గము పెద్దదిచేసినంతమాత్రాన ప్రయోజనంలేదని చెప్పుచున్నారు చర్చిల్ గారి వైఖరిమాత్రము భారతదేశానికి ఇంకనుఅనుకూలంగా కన్పట్టుకనిపించుటలేదు,

ఇకయుద్ధసలహా సంఘంలో సుమారు ౨౧ మొదలుకొని ౨౫మందివరకు సభ్యులుండవచ్చును. అందులో ౯ మంది భారతసంస్థానాల ప్రతినిధులుగ నుండగలరట.

భారతదేశపు గతి పాతదే

క్రొత్త మార్పేదియు లేదు

బ్రిటిషు పార్లమెంటులో అమెరీగారికి ప్రశ్నలు

బ్రిటిషుపార్లమెంటు కామన్సుసభవారు జూలై 17వతేదిన సమావేశమైనప్పుడు ఒక సభ్యుడగు సోరెన్సన్ గారు భారతదేశపుసెక్రటరీఆఫ్ స్టేట్ అగు అమెరీగారిని భారతదేశములో ప్రస్తుతస్థితిని గూర్చిప్రశ్నించుచు ఇపుడు భారతదేశంలోఏర్పడియున్న రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుటకై అమెరీగారు ఏదైనప్రకటనను చేయగలరా యనిఅడిగిరి—అందుకుఅమెరీగారు తాను జూలై10వ తేదివాడు చెప్పినదానికి క్రొత్తగా చేర్చునది ఏదియులేదనిచెప్పిరి— పత్రికలలో అనేకవిధములైన ప్రకటనలు వచ్చియున్నందువలన అమెరీగారేదైన చెప్పవలసిన అవసరమున్నదని సోరెన్సనుగారు బలవంతముచేసిరి— అందుకుఅమెరీగారు ఏప్రకటనచేసినను పత్రికలలో ప్రచురించలేదనియు, పార్లమెంటుసభలోనే చేయబడుననియు చెప్పిరి—

సోరెన్సనుగారికోరికపై భారతదేశంలో అరెస్టుచేయబడినవారి మొత్తముసంఖ్య మున్నగు వివేషములను తెల్పవలసినదిగ తాను వైస్రాయి గారికి వ్రాసియున్నానని అమెరీగారు చెప్పిరి— ఇపుడు భారతదేశములో 20000మందిరాజకీయఖైదీ లున్నారని "హిందు"అను పత్రికలో ఒకవ్యాసం లోవ్రాసినారని సోరెన్సనుగారు అనగా, తనకంతసమాచారము తెలియదని చెప్పిరి—

[పోయిన జూలై10వతేదిన అమెరీగారు సోరెన్సన్ గారడిగినప్రశ్నకుజవాబిచ్చుచు భారతదేశంలో రాజకీయఖైదీలను వదలిపెట్టుటవల్లను, భారతదేశమందలి రాజకీయప్రతిష్టంభన మూలకారణమునుతొలగించుటవల్లను, లేక భారతదేశ రాజకీయనాయకులతో రాయబారాలు జరుపుటవల్లను కలిగేలాభములు అంతర్జాతీయస్థితిలో అప్పుడుకలిగినమార్పువల్ల అవసరమునువిషయమై క్రొత్తగా తాను చెప్పవలసినదేదిగాని ఇంకను లేదనియు, క్రొత్తప్రకటనచేసేవిషయమై బ్రిటిషు ప్రభుత్వమువారు శ్రద్ధగా ఆలోచించుచున్నారనియు చెప్పియుండిరి—]

కొల్హాపూరు మరణాలు

కొల్హాపూరులో కలరా (గత్తర)వలన 2000 మందిచచ్చినదని సర్కారువారియు నిజంగా 6372 మంది చచ్చినారనియు హిందూ ప్రజామండలివారు ప్రకటించుచున్నారు— అందుచేత ప్రభుత్వమువారొకకమిషన్ ఏర్పాటుచేసి విచారించవలెనని అనుచున్నారు.

శ్రీవైష్ణవ శ్రీకృష్ణజయంత్యుత్సవ నిర్ణయము

ఈవృష నామ సంవత్సరమునందు శ్రీకృష్ణ జయంత్యుత్సవము శ్రావణ మాసమునందాచరింప వలయునా లేక భాద్రపద మాసమునందాచరింప వలయునాయని సందేహము కలిగి తదుపయుక్త సర్వగ్రంథముల నవలోకించి సర్వప్రమాణసాధకస్వ నిర్ణయమును విశదపరుపబూనితిని. ఈజయంత్యాదులు తిథిప్రధానములనియు- నక్షత్రప్రధానములనియు- ఉభయ ప్రధానములనియు- మూడురకములుగానున్నవి- అందుతిథిప్రధానములు శ్రాద్ధాదులు- నక్షత్రప్రధానములాళ్వారాచార్యుల తిరునక్షత్రములు- తిథినక్షత్రోభయ ప్రధానములు రామకృష్ణాదిజయంతులు- అన్నిసంప్రదాయములవారికిని తిథినక్షత్రోభయ యోగము నిర్ణయమగునప్పుడు సందేహముండదు- కాని తిథినక్షత్రయోగము తత్తత్సంప్రదాయానుసారముగా మనకు పట్టనప్పుడును- తిథినక్షత్రములు వేర్వేరుగా వచ్చునప్పుడున్ను సంశయములు కలుగక మానదు- అట్టిసందేహము కలుగునప్పుడనుష్ఠించవలసినవిధమును ప్రాచీనగ్రంథములు ముక్తకంఠముతో ప్రతిపాదించుచున్నవి- శ్రీపాంచరాత్ర దివ్యశాస్త్రాంతర్గత ఈశ్వరసంహితాత్ర యోదశాధ్యాయమునందలి కొన్నిప్రమాణ శ్లోకముల యర్థమీవిధముగనున్నది.

కృష్ణజయంత్యుత్సవము- జన్మాష్టమియని యు- జయంతియనియు రెండువిధములు- అందుజన్మాష్టమి తిథిప్రధానమనియు- జయంతినక్షత్రప్రధానమనియును. తిథియునక్షత్రమున్ను అవతార సమయమున ముఖ్యముగానుండవలయుననియు- ఉదయాదికించిత్కాలమునరకు ఈ దినము- అట్లుగాదసంభవించునప్పుడు తిథ్యంతరమునను నక్షత్రాంతరమునను అనుష్ఠింపవచ్చుననియు తత్తత్సంప్రదాయానుసారముగా పలువిధములున్నవి- అందు తెంగళసాంప్రదాయికులాచరించునది నక్షత్రప్రధానమైనజయంతిరీతి- కనుక వేదతీర్థుల మొదలగు తెన్గలవారలు శ్రీజయంతియని వ్యవహరించెదరు. అదే ... మునందలి శ్రీవైష్ణవులాళ్వారాచార్యుల తిరునక్షత్రములతోపాటుగా తిరునక్షత్రమనివ్యవహరించెదరు- ఇట్లువ్యవహరించుటచేత నక్షత్రప్రాధాన్యమనుగమకము-రోహిణీనక్షత్రమునకు కృత్తికావేధయును- సప్తమీవేధయును త్యాజ్యము- ఇందు కృత్తికా వేధసజాతీయవేధయనియు సప్తమీవేధవిజాతీయవేధ యనియు చెప్పబడును- సింహమాసమునందు అన్నివిధముల నిరుపద్రోహిణీ నక్షత్రము సంభవించనప్పుడు గతిరేమి- ముఖ్యాలాభేగౌణపరిగ్రహః అనున్యాయముచేత కేవలాష్టమి యుండ నష్టమించవలయును కాని విద్ధరోహిణి స్పష్టముగా తటస్థించియుండగా బహిష్కరించి కేవలాష్టమియందాచరించుట శాస్త్రసంప్రదాయములకు విరుద్ధము- శ్లో- ఉత్తరేయదివ్రేసెంద్ర సప్తమ్యాంయదిరోహిణీ! మృగేణసహితాష్టమ్యాం జయంత్యారాధనంకురు! అనువచనము, ఒకమాసమునందు రెండునక్షత్రములుండి మొదటినక్షత్రము సంక్రాంత్యాది దోషదుష్టమై రెండవనక్షత్రము సప్తమ్యాదివమున తటస్థించినదని దలసప్తమీవేధవిజాతీయ వేధయగుటచే గతిలేమి అష్టమి యందాచరించుటకు బోధించుచున్నదే కాని శుద్ధరోహిణీసంభవించియున్నను అష్టమీతిథియందాచరించుటను బోధించునదికాదు- ఇట్లు సర్వప్రమాణజాలమున ఐకకంఠ్యము కల్గియుండుటచేత- యీవృషనామ సంవత్సరమున శ్రావణ కృష్ణపక్షదశమీ అదిత్యవారరోహిణీ నక్షత్రోపలక్షితదినముననే శ్రీకృష్ణజయంత్యుత్సవము (కణ్ణనతిరునక్షత్రం) నాచరింపవలయును గాని భాద్రపదకృష్ణపక్షాష్టమిఆదిత్యవారమునయాచరించుట ప్రమాణసంప్రదాయసమ్మతము గాదు. దక్షిణదేశమున సర్వపాంచరాత్రాలయములైన శ్రీరంగ శ్రీకాంచ్యాది దివ్యదేశములయందును తెన్నాచార్య సంప్రదాయ యుతములగు సర్వ ... యందును శ్రీవైష్ణవగృహములందున్ను శ్రీజయంత్యుత్సవము నక్షత్రప్రధానముగా యీశ్రావణమాసమునందే జరుపుకొనవలసియున్నది- సర్వదేశములయందలి వైఖానసస్థలముల యందు మాత్రము అష్టమీప్రధానమగుటచే భాద్రపదమాసమునందు జరుగును ఇందుకుపయుక్తములగు ప్రమాణోపపత్తులు అనేకములుగలవు కాని గ్రంథవిస్తరభీతిచేత విరమించితిని.

ఇట్లు
అచ్చి నరసింహాచార్యులు-

—

వి- రామచంద్రరావు గారి విడుదల

హిందూప్రజామండలి కార్యదర్శిగా ఉండిన వి రామచంద్రరావుగారు గత సంవత్సరము వామన్నాయక జయంతినాడు ఘాటుగా ప్రభుత్వాన్ని విమర్శించినందులకు ఎనిమిదినెలలుశిక్షను అనుభవించుటకై శిక్షింపబడిరి. ఈశిక్షను యింతవరకు గామాసాలనుండి అనుభవించినారు, వారిమురాఫా హైకోర్టులో జరిగెను. ఇటీవల హైకోర్టువారు, రావుగారింతవరకనుభవించిన శిక్షను భాయపరిచి శిక్ష-కాలమును తగ్గించి వారివిడిచిపెట్టిరి-

—

సర్- మ- యాఖూబ్ గారు

హైద్రాబాదులోనున్న రాజ్యాంగమునకై సలహాదరుగా సర్. మహమ్మద్ యాఖూబ్ అనువారు నియామకమై చాలాకాలమైనది. వారికినెలకు 2000 కల్దారురూపాయీలజీతము-ఇప్పుడు ఇండియా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ విస్తరణము జరుగుతూ ఉంది-మరొకదిక్కు- సైన్యశాఖలోను ఒకసలహాసంఘము ఏర్పాటైయున్నది-అందులో సర్ మహమ్మద్ యాఖూబు గారిని కూడా తీసుకొన్నారు- అయితే హైద్రాబాదు ఉద్యోగంమాట ఏమి అంటే దానినిన్నీ కొత్తదానినిన్నీ వీరునిర్వహించేదానికై హైద్రాబాదు ప్రభుత్వమువారి సెలవును పొందియున్నారు.

═

ఆంధ్రయువతీ మండలి

ఆంధ్రయువతీమండలి వారు హైద్రాబాదునగరములో ఒకమండలిగృహాన్ని నిర్మించేదానికి నారాయణగూడాలో స్థలంతీసుకొన్నారు 800 గజాలస్థలాన్ని సుమారు 4000 రూపాయీలకు తీసుకొన్నారు. ఆ దుకిగాను 2500రూపాయీలను ఆబ్కా-రీసహాయ కమిషనరుగారైన శ్రీ వి. రంగారెడ్డిగారు (రాజాబహద్దరు వేంకటరామారెడ్డిగారికుమారులు) విరాళమును అనుగ్రహించినారు. ఇంతలో దాని శంకుస్థాపనోత్సవమును చేయనున్నారు-

—

రష్యా సిద్ధాంత గ్రంథాల నిషేధం

రష్యాలో కమ్యూనిజంఅనుసిద్ధాంతము ప్రచారములోనున్నది. అది సామ్యవాద సిద్ధాంతము- అందరుసమానులే. ధనికదరిద్ర భేదములేదు. కష్టముకొద్దికొట్టె ఇయ్యబడును. ఇట్టి సిద్ధాంతమును గురించిన గ్రంథాలు హైద్రాబాదురాష్ట్రములో నికిరాగూడదని శాసించినారు- ఇండియాలోగాని, హైద్రాబాదులోగాని ప్రచురింపబడినకమ్యూనిస్టుగ్రంథాలను అన్నింటిని హైద్రాబాదు ప్రభుత్వమువారు నిషేధించినారని యు-పి.వార్త ప్రకటించినది

—

సంవత్సరము చందా
౩. శాలీ రూపాయలు
అనుమానాలకు
3 రూపాయలు
బ్రిటిషిండియా నుండి
సంll చందా
...
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక
Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions

Best Medium
for
Advertisement

Volume 16 | Hyderabad-Dn | Monday 21st July 1941 | Number 25

మైసూరు సంస్థానములో హరిజనులకు దేవాలయ ప్రవేశము

క్రొత్త ప్రణాళిక నిర్మాణము

అఖిలభారత హరిజన సేవక సంఘముయొక్క కార్యవర్గమువారు ఈజూలైనెల గడచినదినములలో క్రొత్తఢిల్లీలో ఘనశ్యామదాస్ బిర్లాగారి అధ్యక్షతక్రింద సమావేశమైరి. మైసూరు సంస్థానములో ప్రజాభిప్రాయము హరిజనులకు దేవాలయములలో నికిరానిచ్చుటకు సుముఖమగుచున్నట్లు మైసూరు సంస్థానపు కాంగ్రెసువారినుండి తెలియుటచే హరిజనసేవకసంఘ కార్యవర్గమువారు మైసూరు సంస్థాన కాంగ్రెసుసంఘముయొక్క సలహాతో ఆసంస్థానమందుహరిజనులను దేవాలయాలలోకి పోనిచ్చుటకుఒకప్రణాళికనుతయారుచేయుటకు నిశ్చయించిరి. ప్రాథమికపాఠశాలలలో విద్యార్థులు చదివేపుస్తకములను ప్రచురించేవారిని ఆపుస్తకములలో హరిజనభక్తుల జీవితగాథలను గూర్చినపాఠములను అస్పృశ్యతను తొలగించవలెననిఅర్థపరమును మనస్సులో నాటునట్లు తెలుగుపద్యాలను, కథలను, పాఠములను చేర్పించుటకై కోరవలెనని ఒకతీర్మానమామోదించ బడినది. గాంధిమహాత్ముడు అస్పృశ్యతా నివారణనుగూర్చి వ్రాసినవ్యాసములనన్నిటిని ఒకదిక్కునచేర్చి ఒక సంపుటము ప్రకటింపచేయుటకు మహాదేవదేశాయిగార్లు కోరబడిరి. ౧౯౪౨ ౧ ఫిబ్రవరిలో అలహాబాదులోజరుగబోవు కుంభమేలాలో మాజిక్ లాంతరు బొమ్మలనుచూపించి అస్పృశ్యతానివారణచేయుటకై యత్నించవలెననికూడ తీర్మానముచేయబడెను. హరిజనులకుబ్రతుకుతెరువు నిచ్చు గ్రామపరిశ్రమలను, గృహపరిశ్రమలను ఆదేకుంభమేలాలో ప్రదర్శించవలెనని నిర్ణయింపబడినది. ఢిల్లీలోని హరిజనఉద్యోగశాలలో శిక్షితులైనవారలకెక్కడ వారలకునుసంఘక్షేమకార్యములుచేయుటకెట్లో తోడ్పడుటకు ఏర్పాట్లుచేయవలెననికూడ నిర్ణయించబడెను హరిజనులఉపయోగార్థమై హరిజనసేవకసంఘమువారు కట్టించినట్టిగాని, బాగుచేయించినట్టిగాని బావులనుగురించిన సమాచారమును ఎప్పటికప్పుడుప్రకటించుచుండ వలెననియు, హరిజనులకు మంచినీరుఏర్పాటు చేయుటకొరకై "పానీయనిధి"కి చందాలనిధికిచందాలనివ్వవలసినది ప్రజలకు ఒకవిజ్ఞప్తిచేయుటకును నిశ్చయించబడినది,

---

ఇంగ్లాండులో నల్లజాతులయెడ నీచభావము

ఇంగ్లాండులో ఆక్స్ఫర్డు సమ్మర్ స్కూల్ అనునది భారతీయులపై బ్రిటిషువారలకు ఇపుడు ఉండే నీచభావమునుతొలగించుటకు ఏర్పాటు చేయబడినది. ఆసభలో అండమనందు భారతదేశపు డిప్యూటీ హైకమిషనరుఅగు యస్‌-లాల్ గారు ఉపన్యసించుచు తానునల్లజాతివాడనగుకారణంచేత తనకు కొన్నిచోట్లకు రానీయలేదని చెప్పిరి. ఇటువంటిఅమర్యాదచేయుటకు కారణము ఇంగ్లీషువారిఆచారాలు భారతీయులకు తెలియకుండుట కారణమని కొందరుచేప్పేమాట సరియైనదికాదనిరి.

కొద్దిమంది ఆంగ్లేయులు తామసామ్రాజ్యాధిపతులమనిగర్వించి భారతీయులను నీచముగా నెంచుటయే నిజముగాకారణమని లాల్ గారు అనిరి. అంతపెద్దసామ్రాజ్యాన్ని సంపాదించుకొన్నందుకు బ్రిటిషువారుగర్వించుటన్యాయమేగాని, దానివల్ల భారతజాతికంటె బ్రిటిషుజాతి గొప్పయని విఱ్ఱవీగుట విచారకరమనిరి, ఈపాగరుమనిగుడు విక్టోరియామహారాణిగారు ప్రసాదించిన సర్వజాతిసమానత్వము, సర్వరాజ్యసమానత్వము వీటినిపోషించుటయేనని లాల్ గారుచెప్పిరి. ఆమాటను ఎప్పుడుగాని ఆచరణలో పెట్టబడియుండలేదనిచెప్పిరి.

కాంగ్రెసునుండి లాలాధునిచందు గారిరాజీనామా

ఇదివరలో పంజాబురాష్ట్రీయ కాంగ్రెసుసంఘమునకు అధ్యక్షుడుగానుండిన అంబాలా వాస్తవ్యులగు లాలాధునిచందుగారుఇప్పుడుఎన్నికలచేసిపొందిన అన్నికాంగ్రెసుసంఘముల సభ్యత్వములనుండియు వార్ధక్యాస్వస్థతలను కారణముచే విరమించుకొనినారు, ఈవిరమణ సమాచారమును గాంధిమహాత్మునికిని, పంజాబురాష్ట్రీయకాంగ్రెసుఅధ్యక్షునికి తెలియబరచినారు,

---

జర్మనుల కొత్తమారణ యంత్రాలు

గ్రీసుదేశముతో యుద్ధముచేసినప్పుడు జర్మనీవారు ట్యాంకులనుండి మొదలు శత్రువులపై అగ్నివర్షము కురిపించినారు. ౩౦౦అడుగుల దూరము ఆఅగ్నిజ్వాలలు దహించుచూఉండెడివి.

అట్లాంటిక్ మహాసముద్రములో ఇంగ్లీషువారి ఓడలను ముంచుటకుగాను జర్మనీవారు యూబోట్లుఅను ఒకరకపు ఓడను ఉపయోగించుచున్నారు.-అయితేఅవి కొద్దిపాటివిగా ఉండడంవల్ల ఇంగ్లీషువారు వాటిని క్రమముగా ధ్వసం చేయుచూ వచ్చినారు. అందుకుగాను ఒకఉపాయంపన్నినారు. చాలాయూబోట్లు వకలీబోట్లుగావిద్ధముచేసి సముద్రముపై వదలినారు. వాటిలో అస్సలు యూబోట్లు తిరుగుచుండును. ఈమోసంవల్ల ఇంగ్లీషువారు నిజమైనదేదో వకలీదేదో గుర్తుపట్టజాలక తికమకపడుతారని వారిఊహ.

మేయో దేశములో ఇన్ జెక్షన్ పిల్లలు

అమెరికాదేశములో మిస్ మేయో అను స్త్రీ పుట్టి కొన్ని సాలక్రిందట చనిపోయెను.-ఆమె బ్రతికియుండగా హిందూస్థానానికి వచ్చి మదర్ ఇండియా "హింద్‌మాతా" అను ముద్దుపేరుగల ఆంగ్లగ్రంథం వ్రాసెను.-అందు హిందువులను తిట్టరానితిట్లను తిట్టిపోసియుండెను. ఆమెజన్మించి పావనముచేసిన అమెరికా సంయుక్త రాష్ట్రములలో ఇప్పుడు నాగరికత చాలా విజృంభించియున్నది.-భర్తలకు సంతానము పుట్టించే శక్తిలేకపోతే ఇతరులవీర్యాన్ని వారిభార్యలగర్భాలలోనికి ఇన్ జెక్షన్ చేయుదురు. దానితో వారికి గర్భంకలుగును. పిల్లలుపుట్టుదురు. ఈవిధముగా ఇంతవరకు ౧౦౦౦౦మందికిపైగాపిల్లలు పుట్టినారు

బాకీకై పీకకోసుకొనుట

పాఖాల, షహరేవరు ౧౨

(ఓ.వి.)

ఈపాఖాలతాలూకాలోని చెన్నారావుపేట మక్దుంపురంలో ఒక బీదముదిరాజు భూపతి బక్కయ్యఅనే కోమటివద్ద అప్పుతీసుకొని వడ్డీకింద ఆంతకుపదంతలు చెల్లించినా ఇంకాబాకీ తెగలేదు. కోమటి అతన్ని చాలాకష్టపెట్టినాడు. ముదిరాజు ఆనాడురాత్రి కత్తితో గొంతు కోసుకొన్నాడు. గొంతుసగము తెగింది. నర్సంపేట అస్పత్రిలో చచ్చినాడు. ఈతాలూకా గొల్లవారును అప్పులబాధలో చిక్కి అవస్థపడుచున్నారు.

మూడేపల్లిక్షామం

(ఓ. వి.)

మూడేపల్లిగ్రామం సిరిసిల్ల తాలూకాలోచేరినది. ఇప్పటి వర్షాలులేవు గడ్డిమేపులేదు దగ్గరి అడవులలో మేపబోతే అడవిశాఖవారి ఆటంకాలుచాలాఉన్నవి. మాతాలూకా జిల్లాఅధికారులు ఈఇబ్బందులను తొలగించగలరు.

మొహిదీ నవాబుజంగు గారు

హైదరాబాదు(౧౬౯౧)షహరేవరు, 14 అనారోగ్య కారణంచేత సెలవుపై యుండిన నవాబుమొహిదీ నవాబుజంగు బహద్దరు గారు తమ సెలవుపూర్తియైనందున తమఉద్యోగంలో ప్రవేశించినారు.

నావిడుదల

ఎవ్వరనుకున్నారు నావిడుదలయింత త్వరగా అవుతుందని? (విడుదల యింతకుముందేకావలసి యుండినప్పటికిన్ని) అయితేఆదేమాశ్చర్యమోకాని తో మ్మిది నెలల కారాగారవాసానంతరము హైకోర్టువారు విడుదలచేశారు. విడుదలయిన మరునాడు పత్రికలలోమాత్రం, నాచేఉపయోగింపబడిన స్పష్టోక్తులకు నేనుపశ్చాత్తాపము వెల్లడిపరిచానని వుంది.

"నేసత్యమువచించాను. మీరన్నట్లునామాటలు కఠినముగవుండవచ్చు." అనినుడువుటకూడ పశ్చాత్తాపము వెల్లడిపరచుటేనా?

౧౯౪౦ అక్టోబరుమంగళవారము కీర్తిశేషులైన శ్రీవామన్ నాయక్ గారి స్మారకదినసందర్భమున చెప్పిన వ్యాఖ్యానమునకు నన్ను సర్కారువారు అరెస్టుచేసిరి. దాదాపురెండుమాసములు (Political Internee.) పొలిటికల్ ఇండర్నీగాపెట్టి తరువాతనామీదకేసు నడిపించిరి. నేనుసర్కారువారికి విరుద్ధంగమాట్లాడితిననిన్ని, హిందుముస్లిములలో వైషమ్యమును పుట్టించునట్టిమాటలనుడివితిననిన్ని తీర్పుచెప్పుచు శ్రీగులామ్ పంజతన్ (ఫౌజుదారినాజిమ్)గారు రెండుసంllల కఠినశిక్ష విధించిరి సర్కారువారు ప్రజలపట్ల చేయవలసిన కర్తవ్యముల చూపించుట చట్టవిరుద్ధముగాదనియు, నేవ్యాఖ్యానములో నుడివినదంతయునిజము అపీలుచేయగా అయిదుమాసాలయనంతరము ఈవింతజరిగింది.

కారాగారవాసబాధనాలోఏలాంటిమార్పు కలిగించలేదు. కలిగింపబోదనికూడనాదృఢవిశ్వాసము. నిజమైనహిందువు యత్నించిన దుఃఖము సంభవించిన ఆశయములను విడువజాలడు

ఇట్లు
వి. రామచంద్రరావు
సెక్రటరీ, హిందుప్రజామండలి
హిందూ లిబర్టీసుయూనియన్

హెచ్. ఇ. హెచ్. నైజాంస్టేటు రైల్వే

టికెట్టులేకుండా ప్రయాణము

టికెట్టులేకుండా లేక సక్రమమైన టికెట్లులేకుండా ప్రయాణము చేయువారి విషయమున గావింపబడిన 1890 సంవత్సరము 9 న ఇండియన్ రైల్వేచట్టమునందలి మార్పులు మరియు అధికముచేయబడిన నియమములు ఇప్పుడు న్యాయసూత్రములుగా పరిగణింపబడుచున్నందునను, మరియు అట్టినేరములకు ఇదివరకుకంటె అధికమగు శిక్షల నిచ్చుచున్నందువల్లను ప్రత్యేకముగా గమనింపవలయునని కోరిక.

ఈమార్పులను తెలియజేయు ప్రకటనపత్రములు ప్రతిస్టేషనునందును అందరికి తెలియునట్లుగ ఉంచబడినవి.

ఈచట్టమందు జరిగిన మార్పులయొక్క అచ్చుప్రతిని కోరినవారికి రైల్వేవారు పంపగలరు. దరఖాస్తులను చీఫ్ కమ్మర్షియల్ మేనేజరుగారికి పంపవలయును.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor- S. Prathapa Reddy B. A.B.L.